18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శనివారం 19 ఏప్రిల్ 2025 : పేజీలు 8

## 15 మంది ఫారెస్ట్ అధికారులపై
# ఏసీబీ కేసు



మైదుకూరు - మేజర్‌న్యూస్ : కడప జిల్లా మైదుకూరు పరిధిలోని వనిపెంట ఫారెస్ట్ రేంజ్‌లో పని చేస్తున్న 15 మంది అధికారులు, సిబ్బందిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. వనిపెంట ఫారెస్ట్ రేంజ్ లో కొంత మంది ఇంటి దొంగలు ఎర్రచందనం మాయం చేశారు. దీనిపై ఆరోపణలు రావడంతో 2021 జనవరి 29న వనిపెంట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏసీబీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. అప్పట్లో 49 టన్నుల ఎర్రచందనం మాయమైనట్టు అధికారులు నిర్ధారించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టిన అధికారులు ఎర్రచందనం మాయం కేసులో 15 మందిపై ఏసీబీ అధికారులు అభియోగాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అప్పటి డివిజనల్ డిఎఫ్ఓ తో పాటు 9 మంది బీట్ ఆఫీసర్లు, 4 సెక్షన్ ఆఫీసర్లు, ఒక రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ పై కేసులు నమోదైనట్లు సమాచారం.





## హెచ్చరికలు..
# మాయం..!

- కడప నగరంలో విలువైన ప్రభుత్వ స్థలాల కబ్జా
- ప్రభుత్వ నోటీసు బోర్డులు తొలగింపు..
- గుట్టుగా చదును చేసి ఫెన్సింగ్ ఏర్పాటు.. తర్వాత అమ్మకం
- అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశాలు బేఖాతరు
- ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేసి దోచుకున్నారు.. ఇదీ టీడీపీ నేతల వరస, ఎన్నికలకు ముందు, తరువాత ఇవే ఆరోపణలు.. అరుపులు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కడప జిల్లాలో కొంతమంది టీడీపీ నేతలు కూడా వైసీపీ దారిలోనే నడుస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు దిగారు. అధికారుల అండతో రెచ్చిపోతున్నారు. రూ.కోట్ల విలువైన భూములు యదేచ్చగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించవద్దని ఒక వైపు అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరిస్తున్నా ఆ పార్టీ నేతలు ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. కడప నగరంలో విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేందుకు టీడీపీ నేతలుగా చెప్పుకుంటూ కొంతమంది రంగంలోకి దిగారు. పార్టీ ముఖ్య నేతల పేర్లు చెప్పి బహిరంగంగానే వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. ప్రభుత్వ స్థలాలుగా నిర్ధారిస్తూ ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులను తొలగించి విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారు. రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు కూడా కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

(వార్త 2లో..)

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన
8లో

## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు
5లో

## పోలీసులు దొంగతనం కేసులు పరిష్కరించి ప్రజల్లో ఆందోళన తొలగించాలి
8లో
- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

## పోలీసుల అదుపులో..
# రేషన్ బియ్యం లారీ...?

- రేషన్ బియ్యం కు పాలిష్ చేసి ఇతర ప్రాంతాలకు
- ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన బియ్యం అంటూ బుకాయింపు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు పోలీసుల అదుపులో రేషన్ బియ్యం లారీ వున్నట్లు సమాచారం. రేషన్ బియ్యంకు పాలిష్ చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని, ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన బియ్యం అంటూ బుకాయిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకెళితే.. ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు ఓ రేషన్ బియ్యం లారీని పట్టుకుని స్టేషన్ వద్ద ఉంచారు. గురువారం తెల్లవారు జామున లేక అర్ధరాత్రి ఇలా లారీ జమ్మలమడుగు నుంచి మైదుకూరు వైపు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యంను పాలిష్ చేసి కొందరు అక్రమార్కులు రాష్ట్రాలు దాటిస్తున్నారు. పట్టుకున్న లారీ కి సంబంధించి తమ వద్ద ప్రభుత్వం వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు రికార్డులు ఉన్నాయన్న విషయం సదరు లారీ యజమాని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే చాలా ప్రాంతాల్లో ఇలాగే రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న సమయంలో ఎప్పుడో ప్రభుత్వం వద్ద రేషన్ మిగతా 2పేజీలో

## లోక రక్షకుడు
# ఏసుక్రీస్తు



కడప, కమలాపురం మేజర్‌న్యూస్ : మానవాళి పాప పరిహారం కోసం మానవ జన్మ ఎత్తిన లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని జిల్లాలోని పలువురు చర్చి పాస్టర్లు పేర్కొన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా జిల్లాలోని పలు చర్చిలలో భక్తిశ్రద్ధలతో శిలువ యాగం నిర్వహించి ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు ఈ సిలువ యాగంలో యేసు క్రీస్తు మిగతా 2పేజీలో

## కుమ్ములాటకు కారణం
# గ్యాంబ్లింగా? లేక సెల్ ఫోనా?

- ఇరువైపులా విభిన్న కథనాలు
- సర్వత్ర గ్యాంబ్లింగే కారణమని సమాచారం..
- మొత్తం మీద వీరి మధ్య ఏదో సంథింగ్ సంథింగ్
- అది ఉన్నతాధికారులే నిగ్గు తేల్చాలి..



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : గురువారం రాత్రి పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుసూదన్ రెడ్డి, నాగాయపల్లెకు చెందిన రామ ఓబుల్ రెడ్డి అలియాస్ ఇంద్రసేనారెడ్డి మధ్య జరిగిన ఘర్షణకు నడి రోడ్డులో బాహ బాహీకి కారణం గ్యాంబ్లింగ్ విషయంలో తలెత్తిన వివాదమేనని ప్రజలనుంచి వస్తున్న ఆరోపణలకు మిగతా 2పేజీలో

## పోలీసుల అదుపులో రేషన్ బియ్యం లారీ...?

(మొదటి పేజీ తరువాయి)

బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు ఉన్న బిల్లులను చూపి యదేచ్ఛగా రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న విషయం చాలా సందర్భాల్లో బహిర్గతమైంది... మైదుకూరు ప్రాంతంలో అయితే ఇలా జరగడం చాలా సందర్భాల్లో చూశాం. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ల వద్దనే కిలో 17 రూపాయలకు కొనుగోలు చేసి వాటికి పాలిష్ చేసి ఇతర రాష్ట్రాలకు కిలో 25 రూపాయలకు పైగా విక్రయిస్తున్నట్లు చాలా సందర్భాల్లో పట్టుబడిన నిందితులు చెప్పారు. ప్రస్తుతం పట్టుకున్న రేషన్ బియ్యం విషయంలో కూడా అధికారులు అన్ని రికార్డులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. మరి అధికారులు ఎలా లెక్కలు వేస్తారో వేచి చూడాల్సిందే.

## లోక రక్షకుడు ఏసుక్రీస్తు

(మొదటి పేజీ తరువాయి)

తాను పడిన కష్టాలను కళ్ళకు చూపించే విధంగా భక్తులు వేషాదరణ ధరించి శిలువ యాగం నిర్వహించారు. ఈ సిలువ యాగంలో ఏసుక్రీస్తు పడిన కష్టాలను చూసి మహిళలు కన్నీరు పెట్టుకున్నారు.. యాగంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించి యేసుప్రభువు గొప్పతనాన్ని బోధించారు. కమలాపురంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ సాల్మన్ బాబు పలువురిని దీవించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలం లోని ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ మర్రెడ్డి ఆధ్వర్యంలో, గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ నుంచి ముద్దనూరులోని ఆర్సియం చర్చి వరకు సిలువ మార్గం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముద్దనూరు పట్టణంలోని ఆర్సీఎం చర్చి విశ్వాసులు అలాగే వేల్పుచర్ల, ఆర్టీపిపి తదితర ప్రదేశాల నుంచి ఇక్కడికి విచ్చేసిన ఆర్సీఎం చర్చి విశ్వాసులు గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొని, పరమ పరిశుద్ధుడైన యేసు క్రీస్తు ప్రభువు సిలువపై పడిన కష్టాలను తలుచుకుంటూ భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొనడం జరిగిపడి.

## ముద్దనూరు మండల మీట్ నిర్వహణ




**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండల సర్వసభ్య సమా వేశ నిర్వహణకు కోరం సరిపోవడంతో శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ముద్దనూరు ఇన్చార్జి ఎంపీడీవో అరుంధతి తెలిపారు. ఈవోపీఆర్డి వీరభద్రుడు హాజరైన ఈ మండల్ మీట్ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను సభ ముందుకు వచ్చి వివరించడం జరిగిందని ముద్దనూరు ఇన్చార్జ్ ఎంపీడీవో అరుంధతి తెలిపారు.

## 21వతేదీ నుంచి 24 వరకు ఉజ్జివ సువార్త స్వస్థత సభలు

**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని సిఎస్ఐ గ్రౌండ్స్ లో ఈ నెల 21 వ తేదీ నుంచి 24 వరకు అనగా (సోమ, మంగళ, బుధ, గురువారం) లలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఉజ్జీవ సువార్త సభలు జరుగుతా యని నిర్వాహకులు, సభల కన్వీనర్ బ్రదర్ జోసఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సభలకు బెల్లంపల్లి ప్రాంతం నుండి అభిశక్తులైన దైవజనులు పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ రావడం జరుగుతుందని అన్నారు. ఈ సభలు స్థానిక సంఘ కాపరులు, నాయకుల సహాయంతో జరు గుతాయన్నారు. ఈ సువార్త సభలకు కడప నగర ప్రజలందరూ హాజరై దేవుని దీవెనలు పొందాలని బ్రదర్ జోసఫ్ తెలిపారు. వివరాలకు సెల్‌నెంబర్ 7893113238ను సంప్రదించాలన్నారు.

# నోటీస్ బోర్డులు..మాయం!

**కడప బ్యూరో – మేజర్ న్యూస్**

కడప నగరం కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు విలువైన ప్రభుత్వ భూములను తప్పుడు రికార్డులతో ఆక్రమించగా, ప్రస్తుత కూటమినేతలు కూడా అదే దారిలో పయనిస్తున్నారు. నగరంలోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని కబ్జా చేసే పనిలో పడ్డారు. కొంత మంది రెవెన్యూ అధికారులు కూడా వారికే వంత పాడుతున్నారు. కడప పట్టణంలోని చిన్నచౌక్ ప్రాంతంలో గల మృత్యుంజయ కుంట, మారుతి నగర్, భాగ్యనగర్ కాలనీ, ప్రకాష్ నగర్, పకీరు పల్లె, ముత్రాస్ పల్లె, బుడ్డాయి పల్లె, తిలక్ నగర్, రామకృష్ణ నగర్, నిరంజన్ నగర్ తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలు ఉండేవి. మృత్యుంజయ కుంట మురికికుంటగా దర్శనమిస్తూ ఉండేది. అయితే కబ్జాదారులు చెర పట్టి సెంటు కుంట స్థలం కూడా లేకుండా చేశారు. భారీగా ఇళ్లను నిర్మించారు. పక్కనే ఉన్న మారుతి నగర్ పరిస్థితి కూడా అదేవిధంగా తయారైంది. పూర్తిగా కబ్జాకు గురైంది. స్మశాన స్థలం సైతం నేతలు ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారు. ప్రకాష్ నగర్ లో కట్ట సైతం ధ్వంసం చేసి ఇళ్ళను నిర్మించారు. పక్కనే ఉన్న నిరంజన్ నగర్ లోనూ అంగుళం ప్రభుత్వ స్థలం కనిపించదు. ఇక తిలక్ నగర్, పకీరుపల్లి, ముత్రాస్ పల్లె, బుడ్డాయి పల్లె ప్రాంతాల్లోనూ కబ్జారాయుళ్ళు రెచ్చిపోయారు. ముఠాలుగా ఏర్పడి అందిన కాడికి దోచేశారు. కబ్జా పరిసమాప్తం అయ్యాక నిద్రలేచిన రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు రెండేళ్ల క్రితం మిగిలిన 2, 5, 10 సెంట్ల విస్తీర్ణంలోని స్థలాలను కాపాడుకునేందుకు నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశారు. మాంసం తినగా మిగిలిన బొక్కల కోసం అధికారులు ప్రాకులాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కడప నగర పరిధిలో 100 స్థలాల్లో అధికారులు నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి.. ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. అంటూ ఆయా సర్వే నెంబర్లు క్రోడీకరిస్తూ బోర్డులు నాటారు. అయితే గత నెలరోజులుగా చాలా ప్రాంతాల్లో ఈ బోర్డులు మాయమయ్యాయి. ఆస్థలాలను చదును చేస్తున్నారు. మృత్యుంజయ కుంట, భాగ్యనగర్ కాలనీ, ఎన్జీవో కాలనీ, ప్రకాష్ నగర్, కలెక్టర్ కార్యాలయ సమీపంలోని నిరంజన్ నగర్ ప్రాంతాల్లో ఎక్కువగా ఈ నోటీస్ బోర్డులు అదృశ్యమయ్యాయి. కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా టీడీపీ నేతలుగా చెబుతున్న కొంతమంది 10 సెంట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపించాయి. గతంలో ఇదే స్థలం విషయంలో ఓ ఆర్ఐ సస్పెండ్ అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అది ప్రభుత్వభూమిగా నిర్ధారిస్తూ రెవెన్యూ అధికారులు బోర్డు నాటారు. ప్రస్తుతం ఇదే స్థలానికి కోర్టు లో ఉందంటూ కొందరు బోర్డు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. అదేవిధంగా ద్వారకానగర్, ఎన్జీవో కాలనీలోనూ కొంత మంది కబ్జాకు పాల్పడ్డారు. అక్కడ కూడా ఇది ప్రభుత్వ భూమి. ఇందులోకి ప్రవేశిస్తే శిక్షర్హులవుతారని గతంలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ఆ బోర్డును తొలగించి స్థలాలను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఇవి కేవలం ఉదాహరణ మాత్రమే. ఇలా కడప నగరంలోని పలు ప్రాంతాల్లో గతంలో రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులను తొలగించి, వాటిని మాయం చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఆక్రమణల్లో టీడీపీ నేతల పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

**స్పందించని రెవిన్యూ యంత్రాంగం...**

గత కొద్దిరోజులుగా నగరంలోని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా.. నోటీస్ బోర్డులను తొలగిస్తున్నా రెవెన్యూ, కార్పోరేషన్ అధికారులు మాత్రం స్పందించడం లేదు. టీడీపీ ముఖ్య నేతల పేర్లు చెప్పుకుంటున్న కొంతమంది చోటా మోటా నాయకుల కబ్జాలకు అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోగస్ రికార్డులు సృష్టించేందుకు కూడా కొంతమంది అధికారులు ఆక్రమణదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ తమ వంతు వాటా దక్కించుకుంటున్నారు. వీటిని అడ్డం పెట్టుకుని రూ. కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అయితే సర్వే చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడుకునే ప్రయత్నం చేయడం లేదు. కనీసం గతంలో ఏఏ ప్రాంతాల్లో నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశామనే విషయాన్ని కూడా అధికారులు బహిరంగపరచటం లేదు. దీన్ని సాకుగా చేసుకుని చాలా చోట్ల నోటీస్ బోర్డులను అదృశ్యం చేశారు. ఏది ఏమైనప్పటికి టీడీపీ నేతలు కూడా తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న వైసీపీ నేతలు బాటలోనే నడుస్తున్నారని చెప్పవచ్చు.

## కుమ్ములాటకు కారణం గ్యాంబ్లింగా? లేక సెల్ ఫోనా?

(మొదటి పేజీ తరువాయి)

బలం చేకూరుతోంది. ఇక బాధితుని కథనం మేరకు తనకు సంబంధించిన సెల్ ఫోన్ పోయిందని ఈనెల రెండవ తేదీ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని వారం వరకు ఏ సమాచారం తనకు లేకపోవడంతో ఎస్సై గారిని చరవాణి ద్వారా సంప్రదించగా నువ్వు ఫోన్ చేసి అడిగితే చెప్పటానికి నీకు జీతగాల్లమా ఫోన్ పెట్టరా అని అసభ్య పదజాలంతో మాట్లాడాడని, తర్వాత స్టేషన్కు వెళ్లి విషయం అడుగగా అనవసరంగా అన్యాయంగా కొట్టడం జరిగిందని ఆరోపించారు. ఆది నుండి ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ప్రవర్తన వివాదాస్పదమే.. ప్రతి చిన్న విషయానికి దండోపాయమే ఆయన లక్ష్యంగా కనబడుతోంది. ఆయన కన్నెర్ర చేస్తే లాటి విరగాల్సిందే వీపు వాయాల్సిందే. విచారిస్తే ఇలా ఎందరో ఆయన బాధితులు. ఇటీవల వెహికల్ చెకింగ్ లో ఇద్దరు వ్యక్తులు బైక్ నిలబెట్టకుండా వెళ్లినందుకు వారిని చేజ్ చేసి లాటి విసరగా అది బైక్ చక్రాల మధ్యలో ఇరుక్కుని వారిద్దరూ క్రిందపడి ఒక వ్యక్తికి తలకు గాయం, ఇంకో వ్యక్తికి చేయి ఫ్రాక్చర్ కావడం వారు ఈ విషయంపై ఎస్. పి. దగ్గరికి వెళ్లాలనే యోచనలో ఉండగా పెద్దమనుషుల జోక్యంతో విరమించుకోవడం ఒక ఉదాహరణ. అలాగే ఓ విషయంలో విపరీతంగా కొట్టిన వ్యక్తిని రాత్రికి పూచికత్తుమీద ఇంటికి పంపగా ఆ వ్యక్తి ఇప్పటికీ దాదాపు నాలుగు రోజులు కావస్తున్న అతని ఆచూకీ లేదు.. ఆ వ్యక్తి ఏమయ్యాడో అనే ఆలోచనలో కుటుంబ సభ్యులు ఉండటం గమనార్హం. అలాగే గురువారం నాడు దాదాపు 6 గంటల ప్రాంతంలో వెహికల్ చెకప్ చేస్తూ వెల్లటూరు మెయిన్ రోడ్డులో ఉండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న తల్లి కొడుకులు ఈయన కొడతాడేమోననే భయంతో ఆ తల్లి వాహనం పై నుండి దూకి క్రిందపడగా ఆ సమయంలో ఎస్సై ఆ అబ్బాయిని లాఠీ తో బాదడంతో చూసేవారు విస్మయం చెందారు. ఇక రెండు నెలల క్రితం సాక్షాత్తు పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ వద్దనే ఓ పెద్ద వాహనం ఓ ద్విచక్ర వాహనదారున్ని ఢీకొనగా అతనికి గాయాలయ్యాయి. ఢీ కొట్టిన వాహన యజమాని గాయాలైన అతన్ని తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్పించి చూపించడం జరిగింది. దానిపై ఎటువంటి కేసు లేదు.. కానీ, ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్ లో ఉంచుకొని దాదాపు రెండు నెలలు



కావస్తున్నా ఇవ్వకపోవడంతో అతని భార్య స్టేషన్ కు వెళ్లి బైకును ఇవ్వమని అడగగా ఆమెను గద్దించి పంపినట్లు సమాచారం.. మరి ఎటువంటి కేసు లేదు కానీ వాహనాన్ని ఇవ్వకపోవడంతో మరి వారి మనసులో ఉద్దేశం ఏమిటో వారికే తెలియాలి.. (బాధితులు ద్విచక్ర వాహనం విషయంపై ఉన్నతాధికారులను కలిసే యోచనలో ఉన్నట్లు సమాచారం), ఇక ఎస్సైతో ఘర్షణ పడిన రామ ఓబుల్ రెడ్డి అలియాస్ ఇంద్రసేనారెడ్డి రాత్రి 12 గంటల ప్రాంతంలో రిమ్స్ ఔట్ పోస్ట్ కి వెళ్లి జరిగిన విషయాన్ని అక్కడ ఫిర్యాదు చేసి, రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, మూడు ప్రక్కటెముకలు ఫ్రాక్చర్ అయినట్లు విశ్వసనీయ సమాచారం..

## వక్ఫ్ చట్ట సవరణపై వైసిపి మీద దుష్ప్రచారం విడ్డూరం

**వైసిపి మండల ఉపాధ్యక్షుడు మునీర్ బాషా**


**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై టిడిపి నాయకులు వైసిపి మీద దుష్ప్రచారం చేస్తుండడం విడ్డూరమని వైసిపి వేంపల్లె మండల ఉపా ధ్యక్షుడు, ఏపి హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ మునీర్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు రాజ్యసభలో వైసిపి అనుకూలంగా ఓటు వేసిందని టిడిపి నాయ కులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బిల్లుకు వ్యతిరేకంగా 95 ఓట్లు వస్తే, 7 ఓట్లు వైసిపి వేసినట్లు ఆధారాలు చూపించారు. ఇచ్చిన మాట ప్రకారం వైసిపి ముస్లింల పక్షాన నిలబడి వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిలిచిందన్నారు. అలాగే ముస్లిం సంఘాల నేతలతో వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు తెలపమని ఏపి సిఎం చంద్రబాబు మాట చెప్పి, వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం దుర్మార్గమన్నారు. . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాబా షరీఫ్, కోఆప్షన్ అస్సానయ్య, మాజీ కోఆప్షన్ బాబా ఫకృద్దీన్, ఎంపిటిసిలు హబిబుల్లా(ఎంహెచ్), పఠాన్ రహంతుల్లా, వార్డు సభ్యులు షామీర్, షుకూర్, ఉమర్, నాయకులు రాహుల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు- అండగా ఉంటాం

## ఖాజావలి కుటుంబాన్ని పరామర్శ

## ఎమ్మెల్సీ, మాజీ ప్రభుత్వ సలహాదారుడు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పుల్లివీడు గ్రామ వాస్తవ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త గొడుగు ఖాజావల్లి ఇటీవల యాక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగింది. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి ఇరువురు వారి స్వగృహం కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ పులివీడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఒక మంచి కార్యకర్త ను పోగొట్టుకోవడం చాలా బాధాకరమన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నను , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్న ఇతను వీరాభిమాని అని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ రాత్రి మిరప పంటను మినీ ఆటోలో తీసుకుని వెళుతుండగా అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగిందని. మిరప పంట సరిగా పండక పండిన పంటకు గిట్టుబాటు ధరలేక నాలుగు లక్షల రూపాయలు అప్పు కావడం జరిగిందని అతని భార్య ఆవేదనతో చెప్పారన్నారు. ఒక చిన్న రేకుల షెడ్ లో కాపురం ఉన్నారని ఖాజావలి మృతి చెందడం వల్ల వారి కుటుంబం అనాధ కుటుంబంగా మారిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇతని కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మస్తాన్, బాబు, గురివి రెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలసపాడులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు: మండలంలోని క్రైస్తవ సంఘాలు గుడ్ ఫ్రైడే సందర్భంగా పలు గ్రామాలలో పట్టణ ప్రాంతాల్లో అత్యంత విశ్వాసంతో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం మండల కేంద్రమైన కలసపాడు ఆర్సీఎం చర్చి ఫాదర్ కొత్తపల్లి మనోహర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏసుక్రీస్తు సిలువ యాగం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు ఇక్కడ నుండి ప్రధాన రోడ్ లో ఆర్సీఎం చర్చి వరకు విచారణ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు యువకులు పాల్గొని సిలువ యాగం కార్యక్రమాన్ని వీక్షించడం తోపాటు విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ఆర్.సి.యం విచారణ పరిధిలోని అన్ని గ్రామాల ఉపదేషులు సంఘ పెద్దలు ప్రజలు పాల్గొని సిలువ యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా యేసు ప్రభువు సిలువను మోసిన విధానం సిలువలో ఆయన పలికిన ఏడు మాటలు సాదృశ్యాలను కళ్ళకు కట్టినట్లు చూపుతూ బైబిల్ గ్రంధము నుండి అనేక అద్భుతమైన విషయాలను ఫాదర్ జోసఫ్ మనోహర్ మాట్లాడుతూ మానవునికి దేవునికి ఉన్న అవినాభావ సంబంధాలను అందరికీ అర్థమయ్యే రీతిలో కళ్లకు కట్టినట్లు వివరించి ఏసుక్రీస్తు జననం మరణం గురించి విశ్వాసులకు వివరించారు , ప్రజలందరూ పాల్గొని దైవ ఆశీస్సులు పొందగలరని విచారణ గురువు జోసెఫ్ మనోహర్ గారి ద్వార ఆనేక సందేశాలను వివరిస్తూ ఏసు క్రీస్తు శిలువ పై పలికిన ఏడు మాటల యొక్క సందేశాన్ని ప్రజలకు విశ్వాసులకు వివరించడం జరిగింది. పరీ పేతురు పరి.పౌలు దేవాలయము యస్ పి జి చర్చికాంపౌండ్ నందు రెవరెండ్ ఆశిష్ గాబ్రియల్, రెవరెండ్ ఆనంద్ అత్యంత వైభవంగా శిలువ పై పలికిన ఏడు మాటలు గురించి వివరించారు. మండలంలోని సింగరాయపల్లెలో ఘనంగా సిలువ యాగం కార్యక్రమం నిర్వహించారు తెల్లపాడు బేతేలు ప్రార్థన మందిరం లో ప్రత్యేక కూడికలు దైవ సేవకులు తామస్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిందని యేసయ్య యెహోను తెలిపారు. ఉపదేశులూ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండలం పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.

# ఈ-వేస్ట్ నిర్మూలనకు సహకరించండి

## మున్సిపల్ కమిషనర్ జగన్నాథం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో నివాసం ఉన్న ప్రజలు తమ ఇంటి నుండి వచ్చు ఈ- వేస్ట్, ఈ-ఎలక్ట్రికల్ మరియు ఈ -ఎలాక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా నిర్మూలించడానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ప్రతి 3వ శనివారం జరుగు కార్యక్రమములో భాగంగా ఈ నెల 19వ తేదీన శనివారం ఈ-వేస్ట్ నిర్మూలనకు ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకున్నారని. కావున పట్టణ ప్రజలు ఈ-వేస్ట్ అనగా పాత బల్బ్, రిమోట్, బ్యాటరీస్, కంప్యూటర్ మరియు మొబైల్ ఫోన్ మొదలగు అన్నియు ఇంటి వద్దకు వచ్చు మున్సిపల్ వాహనంనకు గాని మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు గాని అందించవలసిందిగా ఆయన కోరారు.వీటిని ప్రత్యేక శాస్త్రీయమైన పద్ధతిలో కంపోస్ట్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. పట్టణంలోని ప్రభుత్వ అధికారులు కూడా తమ కార్యాలయం నుండి వచ్చు ఈ-వేస్ట్ ను సేకరించడానికి ప్రత్యేక మున్సిపల్ వాహనంను ఏర్పాటు చేసి ఉన్నామని వారికి ఈ-వేస్ట్ ఆయన తెలిపారు.ం

# లోక రక్షకుడు ఏసుక్రీస్తు

## మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

## సిఎస్ఐ చర్చి ఫాదర్ అర్నిష్ రాజ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గుడ్ ఫ్రైడే రోజున, మనందరం ఏసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటామని ఏసుక్రీస్తు ప్రేమ, కరుణ మరియు క్షమాపణ సందేశం ఆయన విశ్వాసంతో నడిచే వారందరినీ స్ఫూర్తినిస్తుందని దువ్వూరు సిఎస్ఐ చర్చి ఫాదర్ టీ. అర్నిష్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా సిఎస్ఐ చర్చి వరకు భక్తిశ్రద్ధలతో శిలువ యాగం నిర్వహించి ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సిలువ యాగంలో యేసు క్రీస్తు తాను పడిన కష్టాలను కళ్ళకు చూపించే విధంగా భక్తులు వేషాదరణ ధరించి శిలువ యాగం నిర్వహించారు. ఈ సిలువ యాగంలో ఏసు క్రీస్తు పడిన కష్టాలను చూసి మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. యాగంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించి యేసుప్రభువు గొప్పతనాన్ని బోధించారు. వివిధ గ్రామాలలోని చర్చిల యందు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# టీడిపి కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు పంపిణీ


## మండల ఇంచార్జీ మహేశ్వర్ రెడ్డి



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** చక్రాయిపేట మండలం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మండల ఇన్చార్జి మహేశ్వర్ రెడ్డి పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు అకస్మాత్తుగా పార్టీ కార్యకర్తలకు ప్రమాదం సంబంధించినప్పుడు చనిపోయినప్పుడు పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించేందుకు సహాయపడుతుందని ఆయన అన్నారు.అలాగే పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు.

# కడప ఉక్కు కాంగ్రెస్ తోనే సాధ్యం

## పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి




**పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అత్యంత వెనుక బడినటువంటి రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి కడప జిల్లా లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ఏర్పాటు అనే అంశము ఒకటి. ఇందుకు ప్రధాన కారణము 2004 - 20 09 మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యం లో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి బ్రా హ్మణి స్టీల్ ప్లాంట్‌ను కడప జిల్లాలోని జమ్మలమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేసినారు, అందుకు అనుగుణంగా శంకుస్థాపన కార్యక్రమాలను కూడా నిర్వహించినారు. కాలక్రమంలో బ్రాహ్మణి యాజమాన్యం ఆర్థికపరమైనటువంటి కేసులలో ఉండటం వలన బ్రాహ్మణి ఉక్కు కర్మాగారం నిలబడిపోయినది. తరువాత రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వము కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆధీనంలో గాని లేదా ప్రభుత్వ ప్రైవేటు సంయుక్త రంగంలో గానీ ఏర్పాటు చేయుటకు తగు హామీని కల్పించినది, దురదృష్టవశాత్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకుండా బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడినది. 2014 నుంచి 2019 వరకు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వము మొదటి అర్ధ భాగము కేంద్రంలోని బిజెపితో కలిసి నడిచినది. దీనివలన కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ప్రధాన అంశముగా మారినది. తెలుగుదేశం వారు రాజకీయ అవసరాల రీత్యా ఎప్పుడైతే బిజెపితో వేరుపడదలచుకున్నారో అప్పుడు తెలుగుదేశం వారు కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కూడా ప్రధానంగా విభేదిత అంశంలో చేర్చారు, దానికి అనుగుణంగా కడపలో అప్పటి తెలుగుదేశం పార్టీ రాజ్య సభ ఎంపీ అయినటువంటి సీఎం రమేష్ కడప జిల్లా జిల్లా పరిషత్ కార్యా లయం నందు బిజెపి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరా హార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయుడు నిరాహార దీక్ష విరమణ చేయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తాము అని చెప్పేసి వాగ్దానం చేశారు. అందుకు అనుగుణంగా కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శిలాఫలకం కూడా చేశారు. తరువాత కొద్ది కాలానికి అనగా సార్వత్రిక ఎలక్షన్ల ముందు జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత కొద్ది కాలానికే రాష్ట్రంలో ప్రభుత్వము తెలుగుదేశం నుంచి వైకాపా చేతికి మారినది. వైకాపా ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి ప్రభుత్వము అత్యంత త్వరితంగా అనగా ఆరు మాసాల లోపలనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం జమ్మలమడుగు ప్రాంతంలోనే మరొకచోట శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగిస్తూ ఇది ఎలక్షన్ల ముందు ప్రజలను మ భ్య పెట్టే దానికి కాకుండా ఎలక్షన్ల తర్వాత అత్యంత త్వరితంగా ఈ ప్రాం తం మీద ప్రేమ కొద్ది ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం చేస్తున్నటువంటి శంకుస్థాపన అని చెప్పి పేర్కొన్నారు. కానీ వాస్తవానికి నాలుగున్నర సంవత్స రాల సమయంలో ఏమాత్రమేగాని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ముందుకు జరగలేదు ఉన్న పుణ్యకాలం కాస్తా ప్రైవేట్ సంస్థలతో ఒప్పందాలకు ఇతరత్రా కార్యక్రమాలతోనే కాలం గడిపారు. ఆచరణలో మాత్రం విఫలం చెందారు విచిత్రం ఏమంటే ఏ ఎలక్షన్లు వస్తున్నా కడప ప్రాంతంలో ప్రధా నంగా వచ్చే అంశం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఎవరైతే నిరాహార దీక్ష ఎవరి పైన అయితే చేశారో వారితోనే కలిసిపోయి సీఎం రమేష్ 2024వ సంవత్సరంలో జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, టిడిపి, జనసేన కూటమి తరఫున బిజెపి అభ్యర్థిగా అనకాపల్లి పార్ల మెంటరీ స్థానం నుంచి పోటీ చేసి లోక్‌సభ సభ్యుడు అయ్యారు. ఎక్కడైతే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పలుదపాలుగా శంకుస్థాపనలు జరిగాయో ఆ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి జయకేతనం ఎగురవేసినది. సీఎం రమేష్ కడప ప్రాంతం లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలని నిరాహార దీ క్ష నిర్వహించారో ఆ ప్రాంతంలో కాకుండా ప్రస్తుతము పార్లమెంటు సభ్యు నిగా ఎన్నికైనటువంటి అనకాపల్లి ప్రాంతంలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో మెస్సర్స్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.

# వేంపల్లెలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**వేంపల్లె, మేజర్ న్యూస్:** వేంపల్లెలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే సంధర్భంగా శుక్రవారం స్థానిక బిడాలమిట్ట కల్వరీకొండ చర్చిలో ఫాస్టర్ ఎస్ బి రవి కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో అందరిని కట్టుకొనే విధంగా శిలువ యాగం కార్యక్రమం చేశారు. అలాగే నాలుగు రోడ్ల కూడలి నుండి బిడాలమిట్టలో ఉన్న కల్వరీకొండ చర్చి వరకు ఏసుక్రీస్తు పడిన కష్టాలను చూపిస్తూ భక్తులు శిలువ మోస్తూ శిలువ యాగం కార్యక్రమం సాగించారు. భటులు, క్రీస్తు వేషధారణలో ఉన్న భక్తున్ని కొరడాలతో కొట్టుకుంటూ వెళ్లే దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. అలాగే వేంపల్లెలోని పులివెందుల, కడప రోడ్డులో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక యువతకు సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో ప్రాధాన్యత ఇవ్వాలి...!

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలో సెంచరి ప్లైవుడ్ పరిశ్రమ నందు స్థానిక యువతకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రక్రియ చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు.పిపి కుంట వద్ద వున్న సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమను శుక్రవారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ముఖ్య అతిథిగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత చాలామంది వున్నారని,ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు లేక వలసల బాట పడుతున్నారని అన్నారు. ఎక్కడ పరిశ్రమలు ఆపేస్తారు ఆ చుట్టుపక్కల పరిధిలోని స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వాగ్దానాలు తప్పపరిశ్రమలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ నిభందనలు సైతం సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ యాజమాన్యం బేఖాతరు చేస్తున్నారని అన్నారు.ఉపాధి పరిశ్రమలు స్థానికంగా వస్తే స్థానికంగా నివాసం ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశించినప్పటికీ పరిశ్రమ ఏర్పాటు అయిన తర్వాత స్థానికనివాసం వుంటున్న యువకులకు ప్రాధాన్యత ఇవ్వడంలో పరిశ్రమ నిర్వాహకులు ఇవ్వలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక పరిశ్రమలో స్థానిక యువతకు అవకాలు ఇచ్చే విధంగా చూడాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు అలా ఇవ్వని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని వారి హెచ్చరించారు.సమావేశంలో డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ ,మహిళా జిల్లా కన్వీనర్ సి గురుదేవి, పట్టణ నాయకులు యువరాజ్ ,నరసింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్‌లకు గన్‌మెన్‌లను తొలగించడం దారుణం

### జడ్పీ సమావేశానికి కూటమి ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడం విడ్డూరం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జడ్పీ చైర్మన్లకు గన్‌మెన్‌లను తొలగించడం దారుణమని జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల. రామ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ .వి. సతీష్ కుమార్ రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వర్షాలు కురవక త్రాగునీటి సమస్య అధికంగా ఉందని వచ్చే జెడ్పీ నిధులతో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మే 8న జడ్పీ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టర్ తో చర్చించి మొదటి ప్రాధాన్యత గా త్రాగునీటికి ఇవ్వనున్నట్లు తెలిపారు. జడ్పీ సమావేశానికి కూటమి ఎమ్మెల్యేలు హాజరై జిల్లాలోని అనేక సమస్యలపై చర్చించకుండా గైర్హాజర్ కావడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో చక్రాయపేట, వేంపల్లి, సింహాద్రిపురం, లింగాల తదితర మండలాల్లో త్రాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.16 కోట్లును వేసవికాలంలో త్రాగునీటికి వాడుకుంటామని తెలిపారు. ఇప్పటికే వివిధ రకాల పనులకు సంబంధించి రూ 6 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా గ్రామాల్లో గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సతీష్ కుమార్ రెడ్డి, మాజీ మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాపరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు భరత్ కుమార్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే



**పులివెందుల, మేజర్‌న్యూస్:** జీసస్ మహా త్యాగానికి గుర్తే గుడ్ ఫ్రైడే అని ఫాదర్ జాన్ పాల్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు భక్తులు సిలువను భుజనా మోస్తూ ఏసుప్రభు కీర్తనలు పాడుతూ గ్రామోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటెన్స్ స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా, అక్కడనుండి పాత గంగిరెడ్డి హాస్పిటల్ మీదుగా పూలంగల సర్కిల్ వరకు ఈ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఫాదర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పలు మాట్లాడుతూ సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ప్రభువు సిలువపై ప్రాణాలు అర్పించారన్నారు. సమస్త మానవాళి రక్షకుడిగా ఏసుప్రభువు నిలిచారన్నారు. జీసస్ మహాత్మాగానికి గుర్తే ఈ గుడ్ ఫ్రైడే వేడుకలు అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు మార్కెట్ యార్డ్ చిన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, రాజా మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పుత్తాను పరామర్శించిన టిడిపి నాయకులు



**కమలాపురం మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి ఇటీవల హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ నందు మోకాళ్ళకు శాస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులో చికిత్స పొందుతుండ విషయం తెలిసినదే ఈ సందర్భంగా కడప ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్ భాషా ఆధ్వర్యంలో టిడిపి నాయకులు హైదరాబాద్‌లో మోకాలు ఆపరేషన్ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించరు ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుత్త నరసింహారెడ్డి త్వరగా కోలుకొని తిరిగి రావాలని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఉత్సాహ నింపాలని తెలిపారు అదేవిధంగా అనుదినము పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్ని నింపుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో పాల్గొనే విధంగా అల్లాను ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు ఆయన వెంట టిడిపి నాయకులు మల్లికార్జున శెట్టి, దాది రామయ్య, రెడ్డి కరీం, అజ్మతుల్లా కౌన్సిలర్, పబ్బత్తి నర్సింహులు శెట్టి, సీమన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లల్లో ఘనంగా గుడ్ ఫ్రైడే



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలో ఆర్.సి.యం చర్చి విచారణలో గుడ్ ఫ్రైడే సందర్భంగా గురువులు జాలవిజయభాస్కర్ జయన్న ఫాదర్ ఏసుప్రభును శిలువ తీర్పు ఎలాగూ చేశారో అది కళ్ళకు కట్టినట్లు నాటకీయంగా చేయించారు. రెండు రోడ్ల కూడలిలో ఆర్.సి.యం స్కూల్ దగ్గర నుండి గిరినగర్‌లో ఉన్నటువంటి కల్వరి గిరి వరకు ఈ శిలువ మార్గం కొనసాగింది. గత పది సంవత్సరముల నుండి యేసు శిలువ మార్గమునకు డైరెక్షన్ చేస్తున్న నారిపోగు సింహారాయలు(టీచర్) ప్రస్తుతం కూడా ఈయనే చేసారు. మును పెన్నడూ చేయని విధంగా ఈసారి చాలా గొప్పగా సహజసిద్ధ నటనతో కతోలిక విశ్వాసులు,ప్రజలు మరియు ఫాదర్లు సైతం మెచ్చుకునే విధంగా ఏసు శిలా శిలువ మార్గమును చేశారు.మరియు జెపి ట్రస్ట్ వారు జ్యోతి ప్రకాష్ ట్రస్ట్ వారిచే ప్రెసిడెంట్ యంబడి రవి తేజ మరియు ఏపీ, టీజీ కోఆర్డినేటర్స్ మనోజ్ సాగర్, నారిపోగు మరియు పొట్టిపోగు విజయ్ రాజ్ సారథ్యంలో అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ అందచేసారు.ఈ కార్యక్రమంలో గిరినగర్ ప్రజలు విశ్వాసులు భక్తిశ్రద్ధలతో యేసుని శిలువ మార్గంలో పాల్గొన్నారు.

# మే 10 లోపల ఎస్సీ కార్పొరేషన్ రుణానికి దరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : మే నెల10వ తేదీ లోపల ఎస్సీ కార్పొరేషన్ రుణా లకు దరఖాస్తు చేసుకోవచ్చని శుక్రవారం పోరుమామిళ్ల ఎంపీడీవో రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 14వ తేదీ నుండి వెబ్సైట్ లో రుణాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఏపీ రాష్ట్రానికి చెందిన వాడై ఎస్సీ కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వయోపరిమితి 21 నుండి 50 సం"ల మధ్య ఉండి దీనితోపాటు బిపిఎల్ కేటగిరీ కింద ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాలలో రవాణా రంగానికి దరఖాస్తు చేసుకునేవారు డ్రైవింగ్ లైసెన్స్, జనరిక్ ఔషధ దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు బీ ఫార్మసీ, డి ఫార్మసీ, ఎం.ఫార్మసీలలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. దరఖాస్తు పరిశీలన అనంతరం అర్హులకు రుణాలు అందజేయడం జరుగు తుందన్నారు. యూనిట్ కాస్ట్‌లో 5 శాతం దరఖాస్తుదారుడు చెల్లిస్తే 45% బ్యాంకు రుణం, 50% రాయితీ ఎస్సీ కార్పొ రేషన్ తరపున అందజేస్తారని తెలిపారు. అర్హులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: క్రీస్తు బోధనలు సార్వజనీనం, సార్వ ప్రాంతీయం, సార్వకాలీనం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు.శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కరుణామయుడు, ప్రేమ సాగరుడు, శాంతి స్వరూపుడు అయిన యేసు క్రీస్తు గుడ్ ఫ్రైడే నాడు సిలువ వేయబడ్డాడన్నారు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మా నవునికి క్రీస్తు బోధనలు, ఉపదేశాలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు.

# కళాభారతి నటులకు సన్మా సన్మానం




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఈనెల 16వ తారీఖున నాటక రంగ దినోత్సవ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కందుకూరి విశిష్ట పురస్కారా లు పొందిన నటులు కే. సుభాష్ చంద్రబోస్, ఆర్.సుబ్రహ్మణ్యంలను, చదువుల సాహిత్య వేదిక ద్వారా నటభూషణ అవార్డు పొందిన కొత్తపల్లి శీనుని కళాభారతి, ప్రొద్దుటూరు కార్యవర్గం తమ సంస్థ కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన సంస్థ ఉపాధ్యక్షుడు మచ్చ నరసింహ ఆచార్య మాట్లాడుతూ కొత్తపల్లి శీను అనేక నాటకాలలో నటించి ఉత్తమ నటుడుగా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొంది ప్రస్తుతం కళాభారతి కార్యదర్శిగా కూడావిశిష్ట సేవలు అందిస్తున్నారని, అదే విధంగా కె.ఎస్.సి బోస్ మరియు సుబ్రహ్మణ్యం కూడా కళాభారతి సభ్యులుగా ఉంటూ అనేక నాటకాలలో పాల్గొంటూ మంచి నటులుగా రాణిస్తూ ఉన్నారని, వారికి ఇలాంటి అవార్డులు వరించడం ఆనం దదాయకమని వారి సేవలను కొనియాడారు. ఈ సభలో నటులు కొత్తపల్లి శీను, సుబ్రహ్మణ్యం, బోసులు వారి వారి నటన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులే కాక ఇతర కళాకారులు కూడా పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో రెండు చోట్ల అగ్ని ప్రమాదం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దు టూరులో రెండు ప్రాం తాల్లో జరిగిన అగ్ని ప్రమాదం జరిగి ఆస్తి నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పెద్దమ్మ చెట్టు దగ్గర వున్న ట్రాన్స్ పార్మర్ కరెంట్ తీగలపై కోతి పడిందని, ఈ ఘటనలో కోతి మృతి చెందిందని తెలిపారు. అదే విధంగా మైదుకూరు రోడ్డు లోని పిబిఎస్ కాయిర్ అండ్ రోప్ ఇండస్ట్రీలో నిల్వ వుంచిన కొబ్బరి పీచు మరియు పొట్టు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావడంతో దాదాపు 20,000 రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని వివరించారు.



# వివాహవేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామ సచివాలయ విలేజ్ ఆర్టికల్చర్ ఆఫీసర్ గంగా ఈశ్వరి వివాహ వేడుకల్లో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం ఖాజీపేట మండలం, బి. తిప్పాయపల్లె గ్రామానికి చెందిన జంపన గంగిరెడ్డి కుమార్తె గంగా ఈశ్వరి, బ్రహ్మానంద రెడ్డి ల కళ్యాణం బద్వేల్ పట్టణంలోని ఎన్. యం. యస్. కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డిలు వివాహ వేడుకల్లోపాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో ఏబిఆర్ఎస్ నాయకులు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలోని ఆర్సీఎం, సిఎస్ఐ, బేతనియ, ఎస్పీజి చర్చిలలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ దేవ కుమారుణ్ణి సిలువ వేసిన రోజున శుభ శుక్రవారంగా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తుకు మన ఆత్మలను అప్పగించుకొన గలిగితేనే ఆయన చేసిన త్యాగానికి అర్ధం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంతా గుడ్ ఫ్రైడే నీ జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ఆయన క్రైస్తవ విశ్వాసులకు తెలియజేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం చర్చిలలో క్రైస్తవ సోదరులకు విందును ఏర్పాటు చేశారు.

# రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

కడప రూరల్ మేజర్ న్యూస్: రోడ్లు బాగుంటేనే ప్రయాణం సౌకర్యంగా కొనసాగేది. రోడ్లు గుంతల మయంగా మారి, ప్రజల రాకపోకలకు నరకాన్ని తలపిస్తున్న పట్టించుకున్న రాదుడే లేదని పలువురు నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే, నగర పరిధిలోని చలమారెడ్డి పల్లి ప్రధాన రోడ్డు అద్వానంగా మారింది. కాసింత సీసీ రోడ్డు తప్పితే, బైపాస్ నుండి బండి కనుమ వరకు రోడ్డు గుంతల మయంగా మారింది. పలు గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మార్గాన రాకపోకలు కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహన దారులు చీకటి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఆవలి వైపుకు బస్సు సౌకర్యం లేని కారణంగా ప్రజలు ఆటోలలో ప్రయాణించక తప్పడం లేదు. వర్షం వస్తే రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో నెలల తరబడి వర్షం నీరు నిలిచి రోడ్డు పూర్తిగా బురద మయంగా మారడం వల్ల, ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి. గత ఏడేళ్లుగా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టలేదని వాహనదారుల నుండి



వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

# మేడేను విజయవంతం చేయాలి

వేంపల్లె,మేజర్ న్యూస్: కార్మిక దినోత్సవమైన మేడేను కార్మికులు అందరూ వచ్చి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. శుక్రవారం మేడేకు చెందిన గోడ పత్రికలను వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని చెప్పారు. నూతన హక్కుల సాధన వ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్దంగా నేడు పరిస్థితి మారుతున్నట్లు చెప్పారు. ఈ కార్య




క్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయ కులు బాలాజీ, దస్తగిరి, బాబు, కృష్ణయ్య, సిద్దయ్య, చలపతి, ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ యూనియన్ నాయకులు రత్నమయ్య, ప్రసాదు మల్లేష్ పాల్గొన్నారు.

# జాఫర్ సాబ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: వైసిపి నాయకుడు బిఎస్ షేక్షావలి తండ్రి బిఎస్ జాఫర్ సాబ్ మృతి పట్ల వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాఫర్ సాబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జాఫర్ సాబ్ గురించి తన చిన్ననాటి సందర్భాల్లోని జ్ఞాపకాలను ఎస్వీ సతీష్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, మైనారిటీ నాయకులు మునీర్, షామీర్, నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్, మోహన్ పవార్, కుటుంబ సభ్యులు జాకీర్, మహమ్మద్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: క్రీస్తు బోధనలు సార్వజనీనం, సార్వ ప్రాంతీయం, సార్వ కాలీనం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కరుణామయుడు, ప్రేమ సాగరుడు, శాంతి స్వరూపుడు అయిన యేసు క్రీస్తు గుడ్ ఫ్రైడే నాడు సిలువ వేయబడ్డాడన్నారు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి క్రీస్తు బోధనలు, ఉపదేశాలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గ దర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు.

# హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషాకు అభినందనల వెల్లువ



పులివెందుల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం నిన్నటి దినం నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ ఉత్తర్లు జారీ చేసిన విషయం తెలుసుకున్న తెలుగు ప్రజా ప్రతినిధులు నాయకులు హజ్ కమిటీ మెంబర్ గా నియమితులైన షేక్ మహబూబ్ బాషా కు అభినందనల వెల్లువ పండుగలాగా జరిగింది . ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పులివెందులలోని విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఒక వివాహానికి షేక్ మహబూబ్ బాషా హాజరుకాగా అదే వివాహానికి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి తెలుగు తమ్ముళ్లు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం శ్రీనివాసరెడ్డి షేక్ మహబూబ్ బాషాను దుశాల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని తెలిపారు. వాటిలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తుంగభద్ర కెనాల్ హైవే లెవెల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, తొండూరు శివ మోహన్ రెడ్డి అజ్జగుట్టు రఘునాథరెడ్డి అజ్జగుట్టు రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంతోష సంబరాలు నిర్వహించారు. అనంతరం షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల నుండి స్నేహితుల నుండి అభిమానుల నుండి ఇంతటి ఆదర అభిమానాన్ని ఇచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కి ,నారా లోకేష్ కి ముఖ్యంగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవికి పార్టీ తరఫున రుణపడి ఉంటానని తనపై నమ్మకం ఉంచి ఇచ్చినటువంటి పదవికి అన్ని విధాల న్యాయం చేస్తూ ప్రజల ఆదరణ పొందుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సమ్మద్,ఉమ్మర్ , విజయ్, భాస్కర్ ,అమర్, రమణారెడ్డి, అర్జున్, ఇతర టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా సుబ్రహ్మణ్యం

## – అభినందించిన డాక్టర్ ఎన్ తులసిరెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లికి చెందిన డాక్టర్ సుబ్రమణ్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించబడ్డాడని, ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి డాక్టర్ సుబ్రమణ్యం ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సుబ్రమణ్యం 30 సంవత్సరాలుగా వేంపల్లి లో ప్రైవేట్ వైద్యునిగా ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు.వైద్య వృత్తి చేస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో అంకిత భావంతో, క్రమ శిక్షణతో పాల్గొనేవాడన్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా పునర్ నియామకం హర్షణీయమన్నారు. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రి నాథ్, నాగరాజు, రమణ, శేఖర్ పాల్గొన్నారు.

## గోశాలను సందర్శించనున్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు

### – టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : కలెక్టర్, ఎమ్మెల్యేలు సుధాకర్ యాదవ్ వరదరాజులు రెడ్డి తెలుగు గంగ సమీపంలోని గోశాల దగ్గరకు రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు శనివారం సాయంత్రం 04:30 నిమిషాలకు దువ్వూరు మండలం తెలుగు గంగ డ్యామ్ చల్లబసాయిపల్లె గ్రామం సమీపం నందు శ్రీ గోపాల కృష్ణ సేవా సమితి ముక్తి ధామం గోశాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దు టూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి సందర్శించనున్నట్లు టిడిపి కన్వీనర్ రమణారెడ్డి తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ తప్పకుండా పాల్గొనాలని తెలిపారు.

## అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చు

### అగ్నిమాపక అధికారి జనార్ధన్ రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఎంతటి ప్రమాదనైనా నివారించ వచ్చునని అగ్నిమాపక అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు ఐదవ రోజులో భాగంగా కమలాపురం అగ్నిమాపక కేంద్రం ఇంచార్జి ఆఫీ సర్ ఏ. జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం పట్టణం నందు గల సబ్ జైలు వారి ఆధ్వర్యంలో హెచ్ పి, పెట్రోల్ బంక్ నందు పనిచేస్తున్న సిబ్బందికి కరపత్రాలు పంపిణి చేసి వారికీ అగ్నిప్రమాదం నివారణ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంబవించినపుడు ఫైర్ ఎక్సటింగుషర్స్ ఏ విధంగా ఉపయోగించాలో డెమో ద్వారా చేసి చూపించామన్నారు పెట్రోల్ పట్టే సమయంలో కొంతమంది సిగరెట్ తాగుతుంటారని అది చాలా ప్రమాదకరమని అలా చేసే వారిని దూరంగా పంపించాలన్నారు పెట్రోల్ పట్టించుకునే సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడితే రేడియేషన్ ఏర్పడి పేలుళ్లు సమర్పించే ప్రమాదం ఉందన్నారు ఇండ్లలో గ్యాస్ ఉపయోగించే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంట అయిపోయిన వెంటనే గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ను ఆఫ్ చేయాలన్నారు గ్యాస్ లీక్ అవుతుందని అనుమానం వచ్చినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందివాలన్నారు. సబ్ జైలు సూపరెంటెండెంట్ డి.గంగాధర్, అగ్నిమాపక సిబ్బంది జె. శ్రీరాములు, డి.సురేష్ బాబు, ఎం.పురుషోత్తం, జి.సంజయ్ కుమార్ పెట్రోల్ బంక్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## వేసవిలో నీరు, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహారం శ్రేష్టం

### జంక్ ఫుడ్‌కు చెక్ పెట్టాల్సిన తరుణం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వేసవిలో నీరు, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహారం తీసుకోవడం శ్రేష్టమని, జంక్ ఫుడ్ కు చెక్ పెట్టాల్సిన తరుణమని నిపుణులు చెబుతున్నారు. మరి వేసవిలో తీసుకోవాల్సిన, వదిలేయాల్సిన ఆహారం ఏమిటో తెలుసుకుందాం

వేసవిలో నీరు, విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. శరీరానికి చల్లదనం అందించడానికి మరియు హైడ్రేటెడ్‌గా ఉండటానికి పుచ్చకాయ, దోసకాయ, నారింజ మరియు ఇతర పండ్లు, ఆకు కూరలు (బచ్చలికూర, పాలకూర) వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది.

వేసవిలో అధికంగా తీసుకోవలసిన ఆహారాలు:

**పుచ్చకాయ, దోసకాయ:** ఈ పండ్లు నీటి శాతం ఎక్కువగా ఉంటాయి మరియు శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి.

**నారింజ, ఇతర పండ్లు:** నారింజ, స్ట్రాబెర్రీలు, బెర్రీలు, కివీ వంటి పండ్లు విటమిన్ సి, పొటాషియం మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి రక్తపోటును నిర్వహించడంలో సహాయపడతాయి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**తాటిముంజలు:** చలువ కోసం, నిర్జలీకరణం నుంచి ఉపశమనం కోసం, అలసట దూరం చేయడం కోసం తాటిముంజలు సేవించవచ్చు.

**కొబ్బరి నీరు:**వేసవిలో ఎక్కువ శాతం చమట వచ్చి నీరు బయటికి వెళ్లి డీహైడ్రేషన్ గురికాకుండా చేసేందుకు కొబ్బరి నీళ్లు అధికంగా సేవించాలి.

**ఆకు కూరలు:** బచ్చలికూర, పాలకూర, కాలే వంటి ఆకు కూరలు విటమిన్లు, ఖనిజాలు నీటి శాతం ఎక్కువగా ఉంటాయి.

**పెరుగు:** పెరుగు ప్రోటీన్, కాల్షియం మరియు ప్రోబయోటిక్స్‌తో సమృద్ధిగా ఉంటుంది, ఇది వేసవిలో జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

**మజ్జిగ:** మజ్జిగ శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది మరియు హైడ్రేటెడ్‌గా ఉండడానికి సహాయపడుతుంది.

**పచ్చికాయలు:**

పచ్చికాయలు, నిమ్మరసం వంటి పానీయాలు శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి మరియు వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటానికి సహాయపడతాయి.

**వేసవిలో నివారించవలసిన ఆహారాలు:**

**ప్రాసెస్ చేసిన ఆహారాలు:** ఫాస్ట్ ఫుడ్, స్నాక్స్, మరియు చిప్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు ఉప్పు అధికంగా ఉంటాయి, ఇవి అధిక రక్తపోటుకు కారణమవుతాయి.

**వేయించిన ఆహారాలు:** వేయించిన ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి మరియు జీర్ణక్రియ సమస్యలకు దారితీస్తాయి.

**చక్కెర అధికంగా ఉన్న ఆహారాలు:** ఐస్ క్రీమ్, స్వీట్లు మరియు తీపి పానీయాలు వేసవిలో నివారించాల్సిన అవసరం ఉంది. వేసవిలో, శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడానికి మరియు హైడ్రేటెడ్‌గా ఉండటానికి ఈ ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం.

కావున ప్రతి ఒక్కరూ వేసవిలో జాగ్రత్తగా వుంటూ పుచ్చకాయ, కర్బూజ, మజ్జిగ ను అధికంగా తీసుకుంటూ, పిల్లలను జంక్ ఫుడ్ కి దూరంగా వుంచి వేసవిలో ఆరోగ్యంగా వుందాం.



## రక్త దానం చేయించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న లక్ష్మి అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని శుక్రవారం సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు యస్ అబ్దుల్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేయాలి

### హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ మండలంలోని 18 గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసి కూలీ డబ్బులు అందక అవస్థలు పడుతున్న ఉపాధి కూలీలకు వెంటనే డబ్బులు మంజూరు చేసి ఆదుకోవాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ కూలీలకు 9వారాలు అయినా పనిచేసిన కూలీలకు నిధులు విడుల చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు ఎండలకు సైతం లెక్కచేయక అధికారులు చూపించిన పనులు చేసినను వారికి డబ్బులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. డబ్బులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధి హామీ కూలీల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




## మానవాళి రక్షణ కోసమే క్రీస్తు ప్రాణ త్యాగం

### పాస్టర్ పి.మహేష్

కడప సిటీ మేజర్ న్యూస్ ఆయన జీవితం పవిత్రం.. ఆయన పిలుపు శాంతి మార్గం. ఆయన శిలువ మరణం సర్వపాప పరిహారమని పాస్టర్ పి.మహేష్ అన్నారు. కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకంలో పేరుకుపోయిన చెడును తొలగించి మానవాళికి మంచిని చేకూర్చటానికే రక్షకుడైన ఏసుక్రీస్తు సర్వమానవాళి కోసం తన రక్తాన్ని చిందించి శిలువపై బలి యాగమై పాపానికి పరిహారం చెల్లించాడని, అదే విధంగా మానవాళి కోసం క్రీస్తు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకుంటూ చెడును విసర్జించి ప్రజలందరూ ఆధ్యాత్మిక త్రోవలో నడుచుకోవాలని సూచించారు. ప్రభువు మరణంలోనూ విజేయుడను క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల పరమార్థాన్ని పాస్టర్ మహేష్, పి.రవితేజ భక్తులకు వివరించారు. అనంతరం ఉపవాసం వున్న భక్తులందరికీ చల్లని పానీయాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, శాంతిరాజు, సుగుణమ్మ, రోజా, రామంజీనమ్మ, కిరణ్ భక్తులు పాల్గొని ప్రజల క్షేమం కొరకు, అధికారుల కొరకు, వర్షం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ప్రతి సంవత్సరం వైరింగ్ చెక్ చేయించాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఫ్యాక్టరీ లలో ప్రతి సంవత్సరం వైరింగ్ చెక్ చేయించాలని అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లోని ఆధార్, ఏషియన్ పివిసి పైప్స్ ఇండస్ట్రీలో, కొర్రపాడు రోడ్డు లోని టివిఆర్ పెట్రోల్ బంక్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ వైరింగ్ మార్చుకోవడం, ప్రతి సంవత్సరం నిపుణులతో వైరింగ్ చెక్ చేయించుకొని షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల నుండి రక్షణ పొందాలని వివరించారు. అదేవిధంగా ప్రతి ఫ్యాక్టరీలో పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. అనంతరం టివిఆర్ పెట్రోల్ బంక్ నందు పోర్టబుల్ అగ్నిమాపక పరికరాల వాడకం గురించి వివరించారు. పెట్రోల్, డీజిల్ నింపే సమయంలో ఇంజన్ ఆఫ్ చేయడంతో పాటు, సెల్ ఫోన్ వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమం



లో ఆధార్ పైప్స్ యజమాని సుదర్శన రెడ్డి, ఏషియన్ పైప్స్ అధినేత సుబ్బారెడ్డి, టివిఆర్ పెట్రోల్ బంక్ మేనేజర్ ప్రసాద రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.




# సిబ్బందికి అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పార్నపల్లి రింగ్ రోడ్డులోని అమరావతి ఫిల్లింగ్ స్టేషన్ మరియు కడప రోడ్డులోని పాల కేంద్రం వద్ద ఉన్న హరిప్రియ గ్యాస్ ఏజెన్సీస్ లో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన కల్పిస్తూ ఫైర్ పరికరాలను ఎలా ఉపయోగించాలి అని డెమో ద్వారా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్ సిబ్బందితో కలసి నిర్వహించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ , సిబ్బంది పెట్రోల్ పంపు బాయ్స్ , గ్యాస్ గోడౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ-చెక్ ర్యాలీని విజయవంతం చేయండి

## మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల మేజర్ న్యూస్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమములో భాగముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం ఏప్రిల్-2025, "ఈ-చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రించండి, శాస్త్రీయంగా వదిలించండి" కార్యక్రమములో భాగంగా తేది. 19.04.2025న ఉదయము 10.00 గం.లకు "ఈ-చెక్" గురించి ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమము పూలంగళ్ళ సర్కిల్ నుండి పార్నపల్లి రోడ్డు మీదుగా ప్రకృతి రెస్టారెంట్ వరకు గౌరవ మునిసిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. కావున సదరు కార్యక్రమము నందు పుర ప్రముఖులు మరియు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం చెన్నారెడ్డిపల్లె గ్రామంలోని కతోలిక విశ్వాసులు మానవాళి పాపాలను క్షమించి వారికి రక్షణ ఇచ్చుటకు ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ మీద మరణించిన రోజు పవిత్ర శుక్రవారం(గుడ్ ఫ్రైడే) సందర్భంగా విచారణ గురువు ఈరి బాలస్వామి, ఉపదేశిల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో సిలువను మోయుచు గుడ్ ఫ్రైడే ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరిగింది. అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో యేసు సిలువ మీద వేలాడుచు తాను మరణించే సమయంలో పలికిన ఏడు మాటలను వివరించటం జరిగింది. ఈ గుడ్ ఫ్రైడే ప్రార్థనలో గ్రామంలోని హిందువులు, ముస్లిం సోదరులు సైతం ఐక్య మ త్యంతో పాల్గొనడం ఎంతో శుభ పరిణామం అంటూ విచారణ గురువులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విచారణ ఉపదేశీయులు కతోలిక క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన మండల సిహెచ్ఓలు




దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ లోని ఆయుష్మన్ ఆరోగ్య మందిరాలలో సిఎచ్ఓ లుగా దువ్వూరు మండలంలో 14 మంది పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వ హించారు .ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమంగా 23శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహ కాలను సకాలంలో అందజేయాలని, ఈపీఎఫ్ ను పునరుద్దరిం చాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను అందించాలని, హెచ్ ఆర్. ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్ పాలసీలను అమలుపరచాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని 14 మంది సిహెచ్ఓలు హాజరై నిరసన తెలిపారు

# బి.నారాయణ రెడ్డికి సిపిఎంకు సంబంధం లేదు, కబ్జాలుచేస్తే విచారించి చర్యలు తీసుకోండి

## సిపిఎం జిల్లా కమిటీ వెల్లడి



కడప సిటీ మేజర్ న్యూస్ కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ "ప్రెస్ మీట్" నిర్వహించింది. ఈ క్రింది "ప్రెస్ నోట్" విడుదల చేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, ఏ.రామ్మోహన్, వి.అన్వేష్ తదితరులు ప్రెస్మీట్లో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ జిల్లా కమిటీ తీర్మానాన్ని తెలియజేస్తూ మాట్లాడుతూ... ప్రముఖ దినపత్రిక (సాక్షి)లో ఈనెల 3వ తేదీన, 18వ తేదీలలో ప్రస్తుతం సిపిఎం సభ్యుడు కానీ బి.నారాయణ రెడ్డి, వారి కుటుంబ సభ్యుల భూకబ్జాలపై కథనాలు ప్రచురించారు. సిపిఎం లో 2023 నుండి బి.నారాయణ రెడ్డికి పార్టీ ప్రాథమిక సభ్యత్వం లేదు. సిపిఎం జిల్లా కమిటీ వివరణలు తీసుకోకుండా రాయటం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ భావిస్తోంది. సిపిఎం పద్ధతులకు భిన్నంగా వ్యవహరించిన వారిని కడప జిల్లాలో సిపిఎం జిల్లా కార్యదర్శి లను, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులను, జిల్లా కమిటీ సభ్యులను, పూర్తి కాలం కార్యకర్తలను కూడా బహిష్కరించిన ఉదాంతాలు గతంలో చాలా ఉన్నాయని అన్నారు. సిపిఎం క్రమశిక్షణ కలిగిన పార్టీ అని వారు గుర్తు చేశారు. కడప నగర పరిధిలోని, భగత్ సింగ్ కాలనీ సిపిఎం నాయకత్వంలో ప్రజల భూ పోరాటం ద్వారా నిర్మితమైన కాలనీ అన్నారు. నెలల తరబడి సిపిఎం కార్యకర్తలు జైలల్లోనే మగ్గితే ప్రజలకు ఆ కాలనీ అభివృద్ధి అయిందని గుర్తు చేశారు. భగత్ సింగ్ కాలనీ, చెమ్ముమియా పేట రెవిన్యూ భూమి సర్వే నెంబర్ 344 లో, స్కూలు దక్షిణ భాగంలో ఉన్న స్థలాన్ని కడప కార్పొరేషన్ జనరల్ కౌన్సిల్ 2017 లో సిపిఎం కడప జిల్లా కమిటీ విజ్ఞప్తి మేరకు, సుందరయ్య స్మారక్ కేంద్రం లైబ్రరీకి కేటాయిస్తూ తీర్మానం చేసిందని, సదరు స్థలాన్ని కబ్జా కోర్లు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిన వెంటనే, ఆ విషయం ఏప్రిల్ 2వ తేదీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,కలెక్టర్‌ను కలిసి కంప్లైంట్ రాతపూర్వకంగా రాసి ఇచ్చారని, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకున్నారని, దానివల్లనే సదరు స్థలంలో ప్రభుత్వ కార్పొరేషన్ స్థలంగా హెచ్చరిక బోర్డు వేయటం జరిగిందన్నారు. కడప భగత్ సింగ్ కాలనీ లోని కమ్యూనిటీ స్థలంకు అధికారులు స్థానిక ప్రజల అభీష్టం మేరకు దాని కమ్యూనిటీ లైబ్రరీగా మార్చాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. బి.నారాయణ రెడ్డికి గాని, వారి కుటుంబ సభ్యులకు గాని పట్టా ఎలా వచ్చిందో విచారించి చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరుతోందన్నారు. సిపిఎంలో ఉన్నప్పుడు బి.నారాయణ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు స్థలం తీసుకోమని సిపిఎం ఏనాడు చెప్పలేదని, బి.నారాయణ రెడ్డి భార్య పేరుతో పట్టా ఎలా వచ్చిందో విచారించి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ కోరుతోందన్నారు. ఆ విధంగా ఏ పార్టీ నాయకునికి తీసుకోమని చెప్పదని వారు తెలిపారు. సాధారణ ప్రజల జీవన విధానాన్ని పార్టీ సభ్యులు అలవర్చుకోవాలని నిరంతరం సిపిఎం చెప్తూ ఉంటుందని వారు తెలిపారు. సిపిఎం కు బి.నారాయణ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని, సిపిఎం సభ్యుడు కాదని వారు ప్రకటించారు. బి.నారాయణ రెడ్డి భూకబ్జాలపై ఏవైనా కథనాలు రాసేవారు సిపిఎం పేరును వాడకుండా రాయాలని వారు కోరారు. సిపిఎం నాయకులు ప్రజల తరఫున పోరాడే వారే తప్ప సొంతానికి ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేయరు అలా ఎవరైనా ఆక్రమణ లకు పాల్పడితే వారి పైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని, పార్టీ నుండి తొలగిస్తామని వారు అన్నారు.

# షుగర్ బాధితురాలికి ఉపాధ్యాయుడి దాతృత్వం



కాశి నాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలం నర్సాపురం గ్రామానికి చెందిన గోసల సుబ్బమ్మ,భర్త పేరు గోసల రామయ్య,వీరికి కుమారుడు వున్నాడు.రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వీరి కుటుంబానిది.గ్రామంలో కూలి పనులు దొరక్క కొడుకు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నాడు.కొడుకు సంపాదన అంతంత మాత్రమే.భర్త రామయ్య గొంతు సంబంధ వ్యాధితో బాధపడుతూ ఇంటి దగ్గర మంచానికి పరిమితమయ్యాడు. గోసల సుబ్బమ్మకు ఐదు సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడు తుంది. ఇటీవల సుబ్బమ్మకు షుగర్ వ్యాధి అధికం కావడంతో కడప రిమ్స్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేసి ఆమె ఎడమ కాలి వేళ్లను తొలగించారు. కాలి వేళ్లను తొలగించిన షుగర్ తగ్గకపోవడంతో కాలు పూర్తిగా దెబ్బతిన్నది.సుబ్బమ్మ మంచానికి పరిమితమైనది.ఈ విషయం తెలుసుకున్న మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.వి. చంద్రశేఖర్ ఆచారి ఆమె కుటుంబదీనస్థితి చూడలేక సహాయం చేయ దలచి శుక్రవారం ఆమె కుటుంబానికి మూడు వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు, బట్టలు, ఐదు వేల రూపాయల నగదును సహాయంచేసి మానవత్వం చాటుకున్నాడు.సుబ్బమ్మ పడుతున్న అవస్థలను గమనించి మరుగుదొడ్డి కట్టించడానికి కూడా ముందుకు రావడం జరిగింది. అభాగ్యులకు నేనున్నా అంటూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్న మూలపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయిలు చంద్రశేఖర్ ని నర్సాపురం గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.ఆయన బాటలో నడవాలనుకున్న కొంతమంది దాతలు ముందుకు వచ్చి సుబ్బమ్మ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా స్థానికులు కోరారు.



# కారు బోల్తా..యువకుడు మృతి

## ముగ్గురికి తీవ్ర గాయాలు

సింహాద్రిపురం మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం నిడివెల గల సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలకు వెళితే సింహాద్రిపురం నుంచి పులివెందులకు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో నలుగురు ప్రయాణిస్తుండగా శివ సాయి అనే యువకుడు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు కావడంతో కడప రిమ్స్‌కు తరలించారు. వారు పులివెందుల టౌన్ కు చెందినవారిగా గుర్తించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై రవి పరిశీలిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన

## పుష్పగిరిని సందర్శించిన -ఎస్ఐ, అధికారులు






**వల్లూరు, మేజర్‌న్యూస్:** మహా పుణ్యక్షేత్రం రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం అధికారులు పరిశీలించారు, వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న, ఆలయ ఈవో శ్రీనివాసులు కొండమీద పార్కింగ్ భక్తుల వసతులు లైటింగ్ సీసీ కెమెరాలు ఏర్పాట్లపై సమీక్షించారు, వారితోపాటు వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు, బ్రహ్మోత్సవాలు ఈ నెల25 నుంచి ప్రారంభం కావడంతో ముందస్తు ప్రణాళికను రూపొందించారు, నది వద్ద స్నానానికి ఏర్పాట్లు మహిళలు స్నానాలు ఆచరించిన తర్వాత దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లు నిర్మాణం తదితర వాటిపై చర్చించారు, ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీస్ గస్తీ ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు స్వామివారిని దర్శనానికి క్యూలైన్లు సీసీ కెమెరాల ద్వారా నిఘ ఏర్పాట్లు తదితర వాటిపై తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు..

# పోలీసులు దొంగతనం కేసులు పరిష్కరించి ప్రజల్లో ఆందోళన తొలగించాలి

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పోలీసులు దొంగతనం కేసులు వేగంగా పరిష్కరించి ప్రజల్లో ఆందోళన తొలగించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడచిన రెండు నెలల కాలంలో పట్టణంలోని మైదుకూరు రోడ్డు లక్ష్మీ నగర్ లో, కొత్రపాడు రోడ్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో, గురువారం జమ్మలమడుగు రోడ్డు లోని బొల్లవరంలో వరుస దొంగతనాలు జరిగిన నేపథ్యంలో పోలీసులు వేగవంతంగా కేసులు పరిష్కరించి, ప్రజల ఆందోళన తొలగించాలని వివరించారు. కాగా తాను ఈ దొంగతనాల అరకట్టే విషయమై కడప జిల్లా ఎస్పీని కలిసి మాట్లాడానని, దొంగలను త్వరగా అరెస్టు చేయాలని కోరానని, త్వరలోనే దొంగలను అరెస్టు చేసి వారి సొమ్ము వారికి రికవరీ చేస్తామని తెలిపారన్నారు. అదేవిధంగా ప్రొద్దుటూరు లో రాత్రులు బీట్ ఆఫీసర్లను మెరుగుపరచాలని కోరానని తెలిపారు. పట్టణంలో దాదాపు 41 వార్డులు ఉన్నాయని, పోలీసులు సంఖ్యాబలం సరైన సంఖ్యలో లేదని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు వేగవంతమైన సమాచారం అందించి దొంగతనాల నివారణలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, వద్ది బాలుడు, రామాంజనేయులు, టిఎన్టీయుసి నాయకులు కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండ

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని మూడవ డివిజన్ లో ఆచారి కాలనీలో నివసించే, పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్త లు ప్రమాదవశాత్తు మరణించిన అరుణ్ కుమార్, నాగయ్య కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవి, టిడిపి పోలీసు బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిలు రూ, 5 లక్షల ప్రమాద బీమాను అందించారు. భవిష్యత్తులో మృతి చెందిన వారి కుటుంబాలు ఆపద వస్తే, కలవాలని తప్పకుండా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు



**కడప క్రైం - మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జీలలో పోలీసులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీలలో ని రిజిస్టర్ ను పరిశీలించారు. లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

# వేంపల్లి దవాఖానాలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు విజయవాడలో వైద్య,విద్యా ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ను బీజేపీ జిల్లా కార్యదర్శి హరినారాయణ తో కలసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైపల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని చెప్పారు. డ్రైనేజి సమస్య, శానటరీ పనులు, హాస్పిటల్ పవర్ సమస్య, ఈఎన్టి కి సంబంధించిన పరికరాలు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్, కొత్త పోస్టుమార్టం రూమ్, ఆక్సీజన్ స్టోరేజ్ తో పాటు ఆపరేటర్ ఉద్యోగులను నియమించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో నే ఆసుపత్రి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు.

# శ్రీ దుర్గా దేవి గుడిలో ప్రత్యేక అలంకారములలో అమ్మవారు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వెలిసియున్న శ్రీ దుర్గా దేవి దేవస్థానం నందు శుక్రవారం అమ్మవారిని ప్రత్యేక అలంకారంతో దర్శనమిచ్చారు. ఆలయ పురోహితుడు దీపు మాట్లాడుతూ అమ్మవారికి ఏందో ప్రీతికరమైన రోజు శుక్రవారం అదేవిధంగా అమ్మవారి జన్మ నక్షత్రమైనటువంటి మూలా నక్షత్రం కావడంతో అమ్మవారికి వేకువ జామున వేదమంత్రాలు సాక్షిగా అమ్మవారికి పవిత్ర నది జలాలతో అభిషేకా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అమ్మవారి అభిషేక కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు వేకుజామునే ఆలయ ప్రాంగణానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుడు ప్రత్యేకంగా దుర్గా దేవి అమ్మవారికి కుంకుమార్చన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తు లకు వారి వారి నామ గోపాల తో పూజారి కార్యక్రమాలు వారికి తీర్థప్రసాదాలు అభిషేక పూజాది కార్యక్రమం అనంతరం అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో శ్రీ కనకదుర్గాదేవి మాత దర్శనం కలగడం చాలా ఆనందంగా ఉందని పలువురు ఆలయ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సంఘ సభ్యులు నలుగురు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామికి నంది వాహన సేవ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థాన కార్య నిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హెూమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హార తులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు నంది వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు.

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రామేశ్వరం గ్రామంలో గౌర రామయ్య, గౌర వెంకట సుబ్బమ్మ, గౌర సుబ్రహ్మణ్యం వీరు ముగ్గురు ఒక గ్రూప్ గా, గౌర లక్ష్మయ్య, గౌర సురేష్ వీరిద్దరూ ఒక గ్రూప్ గా ఏర్పడి పొలాల భాగ పరిష్కారాల గురించి గట్టిగా కేకలు వేస్తూ ఒకరిని ఒకరు వాదులాట, నానా బూతు మాటలు తిట్టుకుంటూ శాంతి భద్రతలకు భంగం కలిగించిన సదరు వ్యక్తులపై పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లు రమణారెడ్డి, దుగ్గిరెడ్డి ల యొక్క స్పెషల్ రిపోర్ట్ ద్వారా ఏఎస్ఐ మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.